ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

తిరుపతి చిత్తూరు



మేకల మందపై పిడుగు

16 మేకలు మృతి
నేలరాలిన మామిడిపిందెలు
విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - వి.కోట , రామచంద్రాపురం

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన గాలీవాన గత మూడు రోజులుగా కురుస్తోంది. తిరుమల తిరుపతిలో మధ్యాహ్నం గంటపాటు వర్షం పడింది. దీంతో ఉక్కపోతతో అల్లాడిపోతున్న జనం ఉపశమనం పొందారు. గత రెండు రోజుల వర్షానికి మామిడి కాయలు రాలిపోయాయి. అరటిచెట్లు కూలిపోయాయి. శనివారం వి.కోట మండలంలో మేకల మందపై పిడుగు పడి 16 మేకలు మృత్యువాత పడ్డాయి. బోయచిన్నాగనపల్లి గ్రామపంచాయతీ రామ నాథపురం గ్రామానికి చెందిన రైతు శంకరప్ప మేకల పోషణ ద్వారా జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే నాయకనేరి అటవీ ప్రాంతంలోకి మేత కోసం మేకల మందను తోలుకెళ్లారు. మధ్యాహ్నం సుమారు మూడున్నర గంటలకు వర్షంతో పాటు భారీ ఉరుములు సంభవించాయి. నాయకనేరి దుర్గం అటవీ ప్రాంతం వద్ద చౌడేశ్వరి గుడి వద్ద తలదాచుకుంటున్న మేకల మందపై పిడుగు పడింది. మేకలు మత్యువాత పడ్డాయి. పెంపకదారు శంకరప్ప ఘాతానికి గురై స్పృహతప్పి పడిపోయాడు. కొంత సమయం తర్వాత తేరుకొని విషయాన్ని గ్రామస్తులకు చేరవేశారు. గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకునీ బాధితుని ఆసుపత్రికి తరలించారు. జీవాల పోషణతో బతుకుతున్న శంకరప్ప మేకల మంద పిడుగుపాటుకు బలవడంతో జీవనం కోల్పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2 లక్షలకు పైగా నష్టపోయినట్లు పెంపకదారు తెలిపారు. ప్రభుత్వం బాధితునికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆర్‌సిపురంలో గాలివాన బీభత్సం

మండలంలో ఉరుములు మెరుపులు, గాలివాన బీభత్సం సష్టించడంతో నడవలూరు సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నాలుగు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. శనివారం సాయంత్రం మూడు గంటలకు ఎండ తీవ్రత తగ్గి ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నాయి. అనంతరం ఉరుములు మెరుపులు పెనుగాలులతో ఓ మోస్తారు వర్షం కురిసింది. ట్రాన్స్‌కో అధికారులు యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభాలనుఏర్పాటు చేసి విద్యుత్ లైన్లు లాగుతున్నారు. మామిడి పంట అంతంత మాత్రంగానే ఈ సీజన్‌లో ఉంది. అయితే ఈ గాలులకు పిందెలు రాలిపోవడంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

పి.మురళిని గెలిపించాలని ఇండియా ఫోరం ఎన్నికల ప్రచారం

ఎర్రజెండా నీడే పేదలకు అండ

సీపీఐ అభ్యర్థి పి.మురళిని గెలిపిద్దాం
ఇండియా ఫోరం నేతల పిలుపు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పేదల బతుకులు బాగు పడాలంటే ఎర్రజెండాను ఆదరించాలని... తిరుపతి అసెంబ్లీకి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మురళిని గెలిపించాలని ఇండియా ఫోరం నేతలు పిలుపునిచ్చారు. తిరుపతి నగర పరిధిలోని లెనిన్ నగర్, ప్రగతి నగర్, గరుడాద్రి నగర్, పార్వతీపురం, నారాయణపురం, కొరమేనుగుంట ప్రాంతాల్లో మురళిని గెలిపించాలని అభ్యర్థిస్తూ సీపీఐ, సీపీఎం,ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ... నేడు ప్రభుత్వాలు ఉచితం అంటున్నాయంటే అవి ఉభయ కమ్యూనిస్టు పార్టీల కషేనన్నారు. వైసీపీ పాలనలో ఏపీలో అక్రమాలు, భూ కబ్జాలు, దౌర్జన్యాలు పెరిగి పోయాయన్నారు. తిరుపతి నగరంలో అయితే ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. లెనిన్ నగర్ అభివద్ధిలో కమ్యూనిస్టు పార్టీ నేతల కషి మరువలేనిదన్నారు. పేదల బతుకులు బాగు చేయడానికి కమ్యూనిస్టు పార్టీ పోటీ చేసిందని... వారికే తమ ఓటు వేస్తామని చెప్పాలన్నారు. బూర్జువా పార్టీలకు ఓట్లు వేయడం వలన పేదల బతుకులు బాగుపడవన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ... ఇండియా కూటమి తరపున బీజేపీని ఎదిరిస్తామన్నారు. జైలుకు వెళ్లడానికి కూడా తాము సిద్ధమే అన్నారు. జగన్ నేడు మోదీకి వంగి వంగి దండాలు ఎందుకు పెడుతున్నాడో చెప్పాలన్నారు. జగన్ గెలిచిన తరువాత మోదీ వద్ద సాగిలపడతారన్నారు. ఏపీ ప్రజల హక్కులు కాలరాయడానికే టీడీపీ, వైసీపీ మోదీ భజన చేస్తున్నాయన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ మాట్లాడుతూ...

2లో

రోడ్డుపై తన్నుకున్న వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి – ఓజిలి

వైసిపిలో గ్రూప్ విభేదాలు భగ్గుమన్నాయి. వైసీపీ నాయకుల మధ్య వాగ్వివాదం ఘర్షణకు దారితీసి రోడ్డుపై తన్నుకున్న సంఘటన మండల పరిధిలోని మాచవరం గ్రామంలో చోటుచేసుకుంది. ఓజిలి మండలం మాచవరం గ్రామంలో సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రచారంలో రెండు గ్రూపుల మధ్య వాగ్వివాదం జరగడంతో గందరగోళం నెలకొంది . మాచవరం గ్రామానికి చెందిన నాయకులు పుల్లారెడ్డి , మధు రెడ్డి గ్రూపులు ప్రచారానికి వచ్చిన అభ్యర్థి సంజీవయ్యను మొదటగా తమ ప్రాంతంలోని ప్రచారం ప్రారంభించాలని వాగ్వివాదం చేయడంతో మనస్థాపానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రచారం చేయకుండానే వెనుతిరిగారు. అభ్యర్థి తిరిగి వెళ్లిపోవడంతో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు.

పలమనేరులో సిఎం జగన్ ఎన్నికల ప్రచారం

'సంక్షేమం' కొనసాగేలా దీవించండి

ఓటుతో 'కూటమి'కి బుద్ధి చెప్పండి   పలమనేరు రోడ్డుషోలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజావక్తి - వి.కోట/పలమనేరు (చిత్తూరు జిల్లా)

రాబోవు ఎన్నికల కురుక్షేత్ర మహాసంగ్రామం రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించేదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పేదవాని భవిష్యత్ బాగుపడాలంటే, మరలా రెండు బటన్లు ఫ్యాను గుర్తుపై నొక్కి పలమనేరు ఎంఎల్‌ఎగా వెంకటేగౌడను, చిత్తూరు పార్లమెంట్ సభ్యులుగా రెడ్డెప్పను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ దఫా అభివృద్ధికి అడ్డ పడుతున్న ప్రతిపక్షం లేకుండా 175కు 175, 25కు 25 స్థానాలు అందించి దీవించాలన్నారు. శనివారం పలమనేరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం

2లో

శాడిజాన్ని తల'పించన్'

ప్రజా దృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

వృద్దులకు, అభాగ్యులకు, అనాధలకు, వితంతువులకు, వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పింఛన్ పేరుతో ఆర్ధిక సహాయాన్ని అందిస్తోంది. గతంలో ఇంటి వద్దకే తెచ్చి వలంటీర్లు అందించేవారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ నేపథ్యంలోనూ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి ఇచ్చి ఉంటే సరిపోయేది. అయితే బూర్జువా పార్టీల రాజకీయ చదరంగంలో వృద్ధులు నలిగిపోతున్నారు. ఎండలకు వాడిపోతున్నారు. ఒకరిద్దరు రాలిపోతున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ వృద్ధుల పట్ల రాజకీయ శాడిజాన్ని తలపిస్తోంది. నెలకో రకమైన నిర్ణయంతో వృద్ధుల పాట్లు వర్ణనాతీతం.

అసలే వేసవి.. ఈ ఏడాది మరింతగా ఎండలు మండిపోతున్న పరిస్థితి. ఇలాంటి తరుణంలో ఎండ, వడగాల్పుకంటే ప్రభుత్వ, ప్రతిపక్షాల ఎత్తులకు వృద్దులు బలవుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా వాలంటీర్ల ద్వారా ఒకటోతేది ఉదయాన్నే లబ్దిదారుల ఇంటి వద్దనే ఫించన్ అందించేవారు. ఎన్నికల నేపథ్యంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి వాలంటర్లీను ఎన్నికలు అయ్యే వరకు విధులకు దూరంగా ఉంచాలని పట్టుపట్టి, ఈసి వద్ద విజయం సాధించింది. దీంతో కోపోద్రిక్తులైన అధికార పార్టీ నేతలు తమ బుర్రకు పదునుపెట్టారు. వీరిద్దరి ఎత్తులకు పెన్షన్ లబ్దిదారులు బలవుతున్నారు. ఏప్రిల్ నెలలో ఆయా సచివాలయాల వద్దే పెన్షన్ అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అది కూడా మూడో తేది పైనే ఇస్తామని ముందుగానే చెప్పింది. వీటి గురించి తెలియని వృద్దులు, అనాధలు, సచివాలయం వద్ద ఎండల్లో వేచి ఉండి తీరా పెన్షన్ కూడా తీసుకోకనే కొంతమంది మృత్యువాత పడ్డారు. వృద్దుల మరణానికి కారణం ప్రతిపక్షాల(బూర్జవ పార్టీలు) ధోరణి అంటూ అధికార పార్టీ విమర్శలు చేసింది. తేరుకున్న ప్రతిపక్షం తామేమి వ్యతిరేకం కాదని, సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ ఇవ్వాలని, లబ్దిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో వేసేలా చర్యలు తీసుకునేలా ఈసిని కోరింది. ఇంకేముంది మే నెల పెన్షన్‌ను లబ్దిదారులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఖాతాలు లేని వారికి, నడవలేని వారికి ఇంటి వద్దే ఇస్తామని ప్రకటించింది. జిల్లా వ్యాప్తంగా సామాజిక ఫించన్లు మొత్తం 2,70,394 మంజురైతే వాటిలో 2,00,868 మంది ఫించనుదారులకు 60 కోట్ల 25 లక్షల నగదును వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమచేశారు. మిగిలిన 69,522 మంది వికలాంగులు, వయోవృద్దులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దే అందించారు. మూడు రోజుల్లో మొత్తం 98 శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అంజేసినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు.

2లో

వడదెబ్బకు వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి -కె వి బి పురం

కే వి బి పురం. మండలంలోని కోట మంగాపురం గ్రామానికి చెందిన ఎం. కన్నెమ్మ (70) పింఛన్ కోసం వెళ్లి వడదెబ్బకు గురై మృతిచెందింది. ఆమె పింఛన్ బ్యాంకులో జమ చేశారని చెప్పడంతో తీసుకునేందుకు మండుటెండలో పిచ్చాటూరుకు వెళ్లి బ్యాంకులో చూసింది. అయితే ఈ నెంబర్కు పింఛన్ డబ్బులు పడలేదని చెప్పడంతో రెండు రోజులు పాలమంగళం బ్యాంకు వద్దకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఆమె మృతి చెందిందని గ్రామస్తులు వాపోయారు.

(మొదటి పేజీ తరువాయి)

శాడిజాన్ని తల'పించన్'

ఇక్కడే అసల ట్విస్ట్ మొదలైంది. ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతో వృద్ధులు బ్యాంకుల బాట పట్టాల్సి వచ్చింది. 43 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో పల్లెల నుంచి పండుటాకులు ఉదయాన్నే బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. అప్పటికి తాళాలు తెరవకపోయినా గేట్ల వద్దే నిరీక్షించారు. పది గంటలకు బ్యాంకు సిబ్బంది వచ్చాక పెన్షన్ల కోసం క్యూ కట్టారు. ఎస్‌బిఐ వంటి బ్యాంకుల్లో సైతం యంత్రాలతో కుస్తీ పడాల్సి వచ్చింది. పాసుపుస్తకం ప్రింట్ తీసుకుని సరిచూసుకున్నాకే సిబ్బంది నగదు డ్రాకు అంగీకరించడంతో మరింత సమయం లబ్ధిదారులు వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతో అనేక మంది స్పృహ కోల్పోవడంతో, కొన్ని ప్రాంతాల్లో కొంత మంది మృత్యువాత పడ్డారు. ఇంత అవస్థలు పడ్డా కొందరి చేతికి అందే డబ్బులు 2700 కావడం గమనార్హం. లబ్ధిదారుల్లో కొందరి ఖాతాల్లో కనీస నిల్వ లేకపోవడంతో పెన్షన్లో కొంత కోత పెట్టాల్సి పరిస్థితి. దీనికి తోడు కనీసం రూ.500 ఖాతాల్లో ఉండాల్సిందే అంటూ బ్యాంకు సిబ్బంది చెప్పడంతో 2800, 2700 రూపాయలు విత్‌డ్రా చేసుకున్నారు. ఇంటి నుంచి బ్యాంకుకు రానుపోను ఆటో చార్జీలు మరో రెండు వందలు పోతే లబ్ధిదారులకు మే నెలలో అందిన పెన్షన్ 2500 కావడం శోచనీయం. కనీసం జూన్ నెలలో అయినా ఎన్నికల కోడ్ అని చెప్పక సచివాలయ సిబ్బంది డైరెక్టుగా ఇళ్ల వద్దనే వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని, గత నెలలో బ్యాంకులు కట్ చేసిన అమౌంట్ తిరిగి వృద్ధులకు ఇచ్చేయాలని వామపక్షాలు కోరుతున్నాయి.

చంద్రగిరిలో దొంగఓట్లపై సర్వే

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లతో గెలవాలనే కుట్రలు జరుగుతున్నాయని, వాటిని అడ్డుకునేందుకు తుమ్మలగుంట గ్రామంలో ఇంటింట సర్వే చేయబోతున్నామని టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో సహజ వనరులను ఇష్టానుసారంగా దోచుకుంటూ కోట్లు వెనకేశారని, భావితరాల భవిష్యత్తు కోసం ఉన్న చెరువుల రూపు రేఖలు మార్చి తమ సొంత ఆస్తిగా వాడేసారన్నారు. కాగితాలపై అభివద్ధి చూపిన వ్యక్తిని చంద్రగిరి ప్రజలు కోరుకోవడం లేదని, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించాలని పోరాడుతున్నామన్నారు. 2014లో మైనరైన తన కుమారుడికి ఎమ్మెల్యే ఓటు హక్కు కల్పించి దొరికిపోయారన్నారు. తుమ్మలగుంటలో ఆదివారం నుండి ఇంటింటి సర్వేలో నిజమైన ఓటు, మతి చెందిన వారి ఓటు, దొంగ ఓటు ఇలా ప్రణాళిక బద్ధంగా సర్వే చేస్తున్నామన్నారు. సమావేశంలో రామానాయుడు, రాధా రాయల్, సిద్ధారెడ్డి, రేవంత్ కుమార్ పాల్గొన్నారు.

తమ్ముని గెలుపు కోసం....

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చంద్రగిరి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివద్ధి చెందాలంటే తన తమ్ముడు పులివర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన సోదరి ధనలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ జయశంకర్ కాలనీలో ఆమె ఇంటింటికి వెళ్లి నానికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ టిడిపి కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప పాల్గొన్నారు.

కనికట్టు ప్రచారాలతో వైసిపిపై విపక్షాల కుట్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలోని ప్రజలందరికీ కుల మతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన సీఎం జగన్ పై కనికట్టు ప్రచారాలను ప్రయోగిస్తూ విపక్షాలు ప్రజల దష్టిని మరల్చాలని కుట్ర చేస్తున్నాయని వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు దొరబాబు అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల మద్దతుతో అధికారంలోకి రావాలి గాని ఇలా ప్రజలకు మంచి చేసిన పార్టీ అధినేత పై అద్భుత కల్పనలను సష్టిస్తూ కుట్రపూరిత ప్రచారాలను చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. 100 నాన్ జ్యూడిషియల్ స్టాంపు కాగితంపై సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటోతో మార్ఫింగ్ చేసి రాజ్యాంగాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తున్నారన్నారు. ఈ కుట్ర చట్టరీత్యా నేరమని ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. వైసిపి లీగల్ సెల్ తిరుపతి నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్, మోహన్ రెడ్డి, సోము, రాజశేఖర్, వేణు పాల్గొన్నారు.

రౌడీయిజంతో గెలవాలని ఆరణి కుట్ర: శ్రీదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి రౌడీయిజంతో గెలవాలని కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రయత్నిస్తున్నారని తిరుపతి నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి నేతల కుట్రలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, మే 13న తమ నిర్ణయాన్ని ఓటుతో చెప్పి తగిన బుద్ధి చెబుతారన్నారు. వలస వచ్చిన వారిని ఏ విధంగా ఆదరించాలో తిరుపతి ప్రజానీకానికి బాగా తెలుసన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ దూది కుమారి, శైలు పాల్గొన్నారు.

'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్' పుస్తకం విడుదల

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

టిప్పు సుల్తాన్ భారత స్వాతంత్ర్యం కోసం వీరమరణం పొంఇనందుకు శనివారం నవ భారత్ సేవా సమాజ్ సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు 'సయ్యద్ నసీర్ అహ్మద్' రచించిన 'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్' పుస్తకాన్న ఎన్ ఏ ఎస్ ఎస్ శిక్షణా కేంద్రంలో సంస్థ జనరల్ సెక్రటరీ మహమ్మద్ రహమతుల్లా షరీఫ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త "సురేఖ" , శిక్షకురాలు "లావణ్య" మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు భారతదేశ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ మతాలకు అతీతంగా ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సుమలత, జావీద్, నీలావతి పాల్గొన్నారు.

టీటీడీకి లారీ విరాళం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారికి శనివారం ఒక లారీ విరాళంగా అందింది. చెన్నైకి చెందిన అశోక్ లేలాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ రూ.31.31 లక్షల విలువైన లారీని అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట కొత్త వాహనానికి పూజలు నిర్వహించి, తాళాలను ఈవో ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, తిరుమల డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

'సంక్షేమం' కొనసాగేలా దీవించండి

జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఐదేళ్లలో ప్రతి పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా, సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలన్నా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని అభివృద్ధి, సంక్షేమం పారదర్శకంగా అమలు చేశామన్నారు. మధ్యవర్తులు అవసరం లేని, లంచాలకు తావులేకుండా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేసి ప్రజారంజక పాలన అందించామన్నారు. మేనిఫెస్టోను ఓ బైబిల్, భగవద్గీత, ఖురాన్‌గా భావించి అమలు చేస్తున్నామన్నారు. చంద్రబాబుకు అధికారం దక్కితే అబద్దాలు, మోసాలు, మాయలతో సంక్షేమ పథకాలకు ముగింపు పలకడంతో చంద్రముఖి మళ్లీ నిద్ర లేస్తుందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పేరు చెబితే ఏ పథకమైనా రాష్ట్రంలో గుర్తుకు వస్తుందా? అని ప్రశ్నించారు. తమ పాలనలో గ్రామాల్లో దాదాపు 600 రకాల సేవలను గ్రామ సచివాలయాల్లో అందుబాటులోకి తీసుకొచ్చామని, వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటికే పారదర్శకంగా సేవలందిస్తున్నామన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో అమలు కాని హామీలు ప్రకటిస్తూ మరలా ప్రజలను మోసగించేందుకు కూటమి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభలో జడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎర్రజెండా నీడే పేదలకు అండ

దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమైనవన్నారు. ఈ ఎన్నికలు భారతదేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. పిల్లల భవిష్యత్తు దష్టిలో పెట్టుకుని ఓటర్లు తీర్పు ఇవ్వాలని దినేష్ కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లె రవీంద్ర మాట్లాడుతూ... అక్రమార్జన కేసుల్లో బెయిల్ పై ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లుగా మనల్ని పరిపాలిస్తుడన్నారు. ఐదేళ్లలో ఆయన ఒక్క రోజు కూడా కోర్టుకు వాయిదాలకు వెళ్లలేదన్నారు. ఇందుకు కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. బీజేపీ ఏం చెబితే అది చేస్తున్నందున జగన్ కు వారు అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావేదిక కూల్చివేతతో జగన్ తన పాలన ప్రారంభించారన్నారు. ప్రజావేదిక శిథిలాలు ఇంకా తొలగించలేదన్నారు. జగన్ నిత్యం అదేదారిలో వెళుతూ నవ్వుతూ పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామానాయుడు, టి.జనార్ధన్, శివారెడ్డి, విశ్వనాథ్, చిన్నం పెంచలయ్య, సుబ్రమణ్యం, లక్ష్మి, వేణు, బాలసుబ్రమణ్యం, నరసింహులు, జిలాని పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of Candidate - **G C Jagan Mohan, S/o Gurajala Chennakeshavulu Naidu D.No.2-1264/2, Nalanda Nagar, B V Reddy Colony, Kongareddy palle, Chittoor -517001.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

Name of the Election: **Andhra Pradesh Legislative Assembly Elections (APLA)-2024**

Name of the Constituency: **172- Chittoor.**

I, G C Jagan Mohan, S/o Gurajala Chennakeshavulu Naidu, (Name of the Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedants:

(A) Pending Criminal Cases:

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Not Applicable	0002/2023 Date 05.01.2023	The Case is not Charge Sheeted yet and it is still at investigation stage	Sec 506 - Criminal Intimidation Sec 504 – Insult Intended Sec 120B – Criminal Conspiracy Sec 149 -Member of unlawful assembly Sec 447 – Criminal Tresspass

(B) Pending Criminal Cases:

Sl. No.	Name of the Court & date(s) of Order(s)	Description of Office(s) & Punishment imposed	Maximum Punishment imposed
1.	NIL	NIL	NIL

(Sd/- G.C.JAGAN MOHAN)

172 - CHITTOOR ASSEMBLY CONSTITUENCY

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి -చిత్తూరు డెస్క్: బైరెడ్డి మండలం మండలం నుండి పలమనేరు జగన్మోహన్ రెడ్డి పర్యటన నిమిత్తం ఓటర్లకు మద్యాన్ని చూపించి భారీగా ప్రజలు తరలి వెళ్లేందుకు వైసీపీ వారు చర్యలు తీసుకుంటున్నారని అధికారులకు సమాచారం అందడంతో ఆగస్తి పెట్రోల్ బంక్ వద్దకుచేరుకున్న డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్నకు . ఫ్లైనింగ్ స్క్వాడ్ స్థానిక ఎస్ఐ కృష్ణయ్య అందిన సమాచారం మేరకు శనివారం పెట్రోల్ బంక్ వద్దకు చేరుకొని పరిశీలించగా అగస్తి పెట్రోల్ బంక్ లోని పర్కింగ్ స్థలంలో ఆలపల్లి కి చెందిన రామణరెడ్డి కారులో 3లక్షల50వేల700 రూపాయల విలువ చేసే 58 కేసుల కర్ణాటక మద్యం ఉన్నట్లు గుర్తించారు . అనంతరం మద్యాన్ని దానికి కారకులైన సర్పంచ్ రమణారెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి అతని రిమాండ్ కు పంపినట్లు అధికారులుసమాచారం అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న జిల్లా ఫ్లైనింగ్ స్క్వాడ్ స్థానిక ఎస్సై కృష్ణయ్య ఎంపీడీవో రాజేష్ పాల్గొన్నారు.

రూ.పది లక్షల విలువ చేసే మద్యం పట్టివేత

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పంటపల్లి సమీపంలో ఇటుక బట్టీల వద్ద పది లక్షల రూపాయలు విలువచేసే మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి అందిన పక్కా సమాచారం మేరకు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ తో కలిసి స్థానిక పోలీసులు పాకాల మండలం పంటపల్లి సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద ఉన్న ఇటుక బట్టీ సమీపంలో ఐచర్ వాహనం నుండి రేకుల షెడ్డులోకి మద్యం దించుతుండగా దాడి చేశారు. దీంతో లారీ డ్రైవర్ కావడంతో ఆలీ ,హుస్సేన్ అనే ఇద్దరు కూలీలను అదుపులోకి తీసుకొని 10 లక్షల రూపాయల విలువ చేసే199 కేసుల మద్యం బాక్సుల తోపాటు ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. పాకాల సీఐ రాజగోపాల్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వి కోటలో భారీ చోరీ

ప్రజాశక్తి -వికోట : మండల కేంద్రమైన వికోటలోని సిద్ధార్థ నగర్ లో శనివారం భారీ చోరీ చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు..స్థానిక సిద్ధార్థ నగర్‌కు చెందిన భాస్కర్ కుటుంబం వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. జీవనోపాధి కోసం బెంగళూరు లో వున్న భర్త భాస్కర్‌ను కలిసేందుకు భార్య నవనీతమ్మ బిడ్డలతో సహా శుక్రవారం బెంగళూరుకి వెళ్లింది. ఇదే సమయమని భావించి గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. శనివారం ఇంటికి వచ్చిన నవనీతమ్మ చోరీ విషయం గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువాను పగులగొట్టి అందులో బంగారు, వెండి నగలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీం సభ్యులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన డీలర్‌పై వేటు

ప్రజాశక్తి-బాలాయపల్లి : ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగిపై ఈసీ వేటు వేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాల యాలు, భవనాల నుంచి రాజకీయ నేతల పోస్టర్లు తొలగించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని ఈసీ అధికారులు హెచ్చరించినా ఖాతరు చేయకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఓ చౌకదుకాణం డీలర్‌పై ఇప్పటికే వేటు వేశారు. శాఖపరంగా ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ మహబూబ్ సాహెబ్ కు అప్పగించామని తహశీల్దారు తెలిపారు.

వైసిపి పథకాలను వివరించాలి

- గూడూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : జగన్ పథకాలను ప్రజల్లో వివరించాలని గూడూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. ఇక ప్రచారానికి ఆరు రోజులే మిగిలాయని ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వైసిపికి ఓటు పడేలా చేయాలన్నారు. రాజీనామా చేసిన వాలంటీర్లను జగనన్న సైన్యంకు పంపాలని ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సూచించారు. స్థానిక సాయినగర్ పివిఆర్ కల్యాణ మండపంలో రాజీనామా చేసిన వాలంటీర్లకు శనివారం సమావేశం నిర్వహించారు. వారికి ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రచారాలు, తదితర అంశాలపై సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి, బాల చంద్రారెడ్డి, పార్టీ సిఇసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి యామిని, పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాద స్థలం పరిశీన

ప్రజాశక్తి- రామచంద్రాపురం: మండలంలోని తాటిమాకుల కండ్రిగ గ్రామంలో విద్యుత్ షాక్‌తో రైతు మహేష్ బాబు మృతి చెందాడు. ఈ సంఘటనపై విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న రెడ్డప్ప ప్రమాద స్థలాన్ని శనివారం పరిశీలించారు. తాటిమాకుల కండ్రిగలో బోరు బావి వద్ద జరిగిన ఈ ప్రమాదానికి కారణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన మహేష్ బాబు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు. ఉన్నత అధికారులకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్న రెడ్డప్ప నివేదికలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు పేట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మూర్తి, ట్రాన్స్‌కో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రికి కుటుంబ సేవే ముఖ్యం: థామస్

ప్రజాశక్తి -వెదురుకుప్పం : వెదురుకుప్పం మండలం కురివికుప్పం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో శనివారం టిడిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శుక్రవారం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరుడు నిధి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి ప్రజాసేవ కన్నా తన కుటుంబ సేవే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మోహన్ మురళి, ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, సర్పంచ్ అబ్బుల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి చెంగాల్రాయులురెడ్డి, నాధముని మునిరెడ్డి, సుధాకర్, గంగయ్య, వరప్రసాద్, మురళి నాయుడు, జనసేన మండల అధ్యక్షుడు పురుషోత్తం, జనసేన నాయకులు ఎత్తిస్వర్ రెడ్డి మునిరత్నం సతీష్ కిరణ్ బెనర్జీ కార్తీక్ చిరంజీవి బాబు హేమయ్య పాల్గొన్నారు.

పిడుగు పడి పాడి ఆవు మృతి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలో శనివారం తేలికపాటి వానలు , మెరుపుల వానలు పడ్డాయి. ఈ క్రమంలో కొండకిందపల్లెకు చెందిన రేణుక పాడి ఆవు, తన ఇంటి దగ్గర కొట్టంలో కట్టేసి ఉండగా పిడుగు పడి మృతి చెందినట్లు స్థానికులు చెప్పారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గోతులు తవ్వారు.. పూడ్చడం మరిచారు..!

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: కేవిబి పురం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఫైబర్ నెట్ నిర్వాకానికి నిలువెత్తు నిర్లక్ష్యం మూగజీవాలు పాలిట యమపాశంగా మారింది. నాలుగు నెలల క్రితం కేబుల్ మరమ్మతులు కోసం ఫైబర్ నెట్ నిర్వాహకులు భారీ లోతు కలిగిన గుంతలను రోడ్డు పక్కన తవ్వి మరమ్మతులు చేశారు.. కానీ వాటిని పూడ్చడం మర్చిపోయారు. దీంతో అటుగా మేత కోసం వెళుతున్న మూగజీవాలు తరచూ పడిపోతూ కొన్ని గాయాలు పాలు అవుతుంటే, మరికొన్ని ప్రాణాలు వదులుతున్నాయి. ఈ విషయమై పలుసార్లు ఫైబర్ నెట్ నిర్వాహకులకు తెలిపినా వాళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు. నాలుగు నెలల కాలంలో పదుల సంఖ్యలో పశువులు ఈ గోతుల్లో పడిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం కొత్తూరు గ్రామానికి చెందిన ఓబుల్ రెడ్డి రైతు సంబంధించిన జెర్సీ ఆవు గుంతలో పడిపోయింది. దాన్ని గమనించిన స్థానికులు తాడు సహాయంతో దాని వెలికి తీశారు. ఈ గుంతలో పడడం వల్ల ఆవు తీవ్ర గాయాలు పాలైంది. పాడి పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గుంతలు మృత్యుకు హారాలుగా మారిపోయాయి. దీనిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలని రైతులు కోరుతున్నారు.

గోతిలో పడ్డ ఆవు

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజక వర్గ పరిధిలోకి వెదురుకుప్పం మండలం దిగువ పల్లాలు పంచాయతీ ఆళ్ళమడుగు దళిత వాడలో ఆవలూరి గోవింద స్వామి పశువుల మేత కోసం వినియోగించే గడ్డి వాము హఠాత్తుగా శనివారం తగలబడింది. పశువుకి ఆహారం ఈ గడ్డి వామి తగలబడిపోవడం తో నిరాశ మిగిలిం ది. సుమారు 25 వేల రూపాయలు నష్ట పోయాడు. ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఎంఆర్‌పిఎస్ ప్రచారం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని తిమ్మ భూపాలపురం, పార్లపల్లి కాటూరు ,పలమాల, అరిగిలకండ్రిగ మాదిగ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఎర్రమల్లి సాయి మాదిగ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కోతిపాక చిన్న రాగవయ్య మాదిగ, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఐతం సుధాకర్ మాదిగ మాట్లాడుతూ కోనేటి ఆదిమూలం, తిరుపతి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ బిఎన్‌కండ్రిగ యువ నాయకులు పాలూరు కార్తీక్, వేలు, వంశీ, సుధీర్ , రవి, మురళి, చందు, జగదీష్ , రమేష్ , సూర్య, చైతన్య, లక్కీ పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు శనివారం టీడీపీ నుంచి వైసీపీలో చేరాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. శివారెడ్డి, మాతయ్య ఆధ్వర్యంలో వీరు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం. దుర్గారెడ్డి, ఎస్. వెంకట రెడ్డి, పి. రాఘవరెడ్డి, బి. వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, బి.మహేష్ రెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, మునిరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, జగదీశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వినాయక రెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, చెంచుమునిరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **N. Venkategowda S/o N.Changegowda, D.No.2-5,Thotakanuma, Village & post, V.Kota mandal, 517424.**

Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **174- PALAMANER ASSEMBLY CONSTITUENCY**

I, **N. VENKATEGOWDA** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Senior Civil Judge and PRL JMFC, KGF, Kolar Dist. Karnataka	C.C.No.334/ 2024	C.C.No.334/ 2024	Sec.138 of NI Act (Cheque Bounce) NEGOTIABLE INSTRUMENT ACT Section. 138,NI Act penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of " any debt or other liability". And the liability of the guarantor and principal debtor is co-extensive.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

N. VENKATE GOWDA, S/O N.Change Gowda, D.No. 2-5, Thotakanuma Village & Post, V.Kota Mandal, Phone Number 9980851166

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
ఆదివారం 5 మే 2024

సార్వత్రిక రణభేరి

హోం ఓటింగ్..

ఇంటి వద్దే ఓటు..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: హోం ఓటింగ్ అంటే.... అనారోగ్యం, నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులు, ఇంటికే పరిమితమైన వృద్ధులు ఆప్రాంతంలోని పోలింగ్ బూత్ వరకు ప్రయాణం చేసి ఓటు హక్కు వినియోగించుకోలేని వారి కోసం ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఐదేళ్ల క్రితం ఈ విధానం తీసుకొచ్చినా గత ఎన్నికల్లో హోం ఓటింగ్‌పై ఎన్నికల అధికారులు అంత శ్రద్ధ చూపని కారణంగా హోం ఓటింగ్ అనేది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించలేకపోయారు.

స్థానిక సంస్థల ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు ఇలా నడవలేని స్థితిలో ఉన్న వారిని స్ట్రెక్చర్, తోపుడుబండ్లపై పోలింగ్‌స్టేషన్ వరకు తీసుకురావడం మనం చూశాం. పోటీలో ఉన్న అభ్యర్థులు ఇలాంటి వారిని ఎంచుకుని మరీ తమకే ఓటు వేయాలంటూ పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చేవాళ్లు.. ఇలా చేయడం వల్ల పక్కాగా తమకే ఓటుతో పాటు సానుభూతి పొందేలా చేస్తుంటారు. ఇలాంటివి ప్రతికల్లోనూ, టీవీ ఛానల్స్‌లోనూ హైలెట్‌గా నిలుస్తుంటాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలనేది ఎన్నికల కమిషన్ ఉద్దేశం. ఇందు కోసం ఓటరు అందుబాటులో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి. మూడు కిలో మీటర్లలోపు పోలింగ్‌బూత్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొనే చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంటుంది. ఇతర దేశాల్లో ఉన్న ఎన్ఆర్‌లు, జైలో ఉన్న ఖైదీలు, పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకొనే అవకాశముంది. ఇలా 2024 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 5,6 తేదీల్లో 16,571 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు హక్కు కలిగిన వారికి పోస్టల్ బ్యాలెట్ ఇంటికి తీసుకుపోయి ఓటువేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా పంపే అవకాశం ఉండేది ఇప్పుడు అలా చేయడానికి కుదరదు. పోలింగ్ ఆఫీసర్ సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ పేపర్ తీసుకొని ఓటు వేసి పోస్టల్ బ్యాలెట్ బాక్సులో వేయాలి, ఇలా వేసిన ఓట్లను అక్కడిక్కడే పోలింగ్ ఆఫీసర్ రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో సీల్ వేసి పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూంకు తరలిస్తారు.

ఇక హోం ఓటింగ్ విధానానికి వస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఆయా నియోజవర్గాలోని ఏపిఓలు పరిశీలించి హోం ఓటింగ్‌కు అర్హత కలిగిన వారిని గుర్తించారు. ఇలా జిల్లాలో 566 మందిని హోం ఓటింగ్‌కు అర్హులుగా తేచ్చారు. 6,7 తేదీల్లో వీరంతా తమ ఇంటివద్దే ఓటు హక్కును

వినియోగించుకోనున్నారు. బ్యాలెట్ బాక్సులు ఓటరు ఇంటి వద్దకు తీసుకుపోతారు. పోస్టల్ బ్యాలెట్ ఇచ్చి పోలింగ్ బూత్‌లో ఎలా ఓటు వేస్తారో అలా రహస్యంగా ఓటువేసి పోస్టల్ బ్యాలెట్‌లో వేయాలి. ఓటు హక్కు వినియోగించుకున్న వారి సంతకం తీసుకుంటారు. వేలి సిరాముద్రవేస్తారు. హోం ఓటింగ్ కూడా రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు వినియోగించుకొనే చూడాల్సి ఉంటుంది. ఇలా వేసిన ఓట్లను ఆ రోజు సాయంత్రానికి పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూంకు తరలించాల్సి ఉంటుంది.

6 నుంచి హోం ఓటింగ్ : తిరుపతి కలెక్టర్

తిరుపతి టౌన్: జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, పోలింగ్ విధులకు హాజరయ్యే మీడియా వారికి అథారిటీ లెటర్ మేరకు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు ఎవరైతే నిర్ణీత దరఖాస్తులో గడువులోపు ఫారం 12- 12డి సమర్పించిన వారు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని మే 5, 6వ తేదీలలో వినియోగించుకోవచ్చునని, ఓటింగ్ 6 నుండి పక్కాగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం పారదర్శంగా చేపట్టాలని, ఈవిఎం కమిషనింగ్ రేపటి నుండి అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎన్నికల అధికారి జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిణిలతో కలిసి అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో, సహాయ రిటర్నింగ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సదరు పోస్టల్ బ్యాలెట్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థుల సమక్షంలో సంబంధిత నియోజకవర్గం ఇంటీరిం స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని కౌంటింగ్ కొరకు ప్రోటోకాల్ ప్రకారం తేవాల్సి ఉంటుందని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కొరకు విధులు కేటాయించబడిన సిబ్బందికి కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని సూచించారు.

మోదీ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదు

మాజీ ఎంపీ చింతా మోహన్

ప్రజాశక్తి- సత్యవేడు: సత్యవేడు క్లాక్ టవర్ వద్ద తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చింతా మోహన్ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల మోడీ పాలనలో అదానిని ప్రపంచంలోనే అత్యంత కుబేరునిగా చేయడం తప్ప దేశానికి, దేశ ప్రజల అభివద్ధికి చేసిందేమి లేదని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన 10 సంవత్సరాలు ముగుస్తున్న సందర్భంగా తన హామీ ఇచ్చిన విధంగా ఎవరి ఖాతాలోను 15 లక్షలు వేయలేదని, 20 కోట్ల యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పిన ఒక్కరికి కూడా ఉద్యోగం కల్పించిన దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీసిటీ నెలకొన్న సందర్భంగా 60వేల మంది యువతకు ఉద్యోగం కల్పించగా, మోడీ ప్రభుత్వంలో ఉద్యోగ కల్పన అభివద్ధి శూన్యమని అన్నారు. మోడీని కొంతమంది సంపన్నులపై మాత్రం ప్రేమ కురిపిస్తూ దేశ ప్రజల మధ్య మతతత్వ కులతత్వ ద్వేషాన్ని పెంచుతూ పోతున్న మోడీకి చివరి గడియలు దగ్గర పడ్డాయని అన్నారు. ఇటు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అటు దేశంలో నరేంద్ర మోడీ పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో గెలిచి కచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటా కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను పంచి ఎంపీ అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అధికారంలోకి రాగానే 9 హామీలు అమలు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి

పుత్తూరు టౌన్: నగరి నియోజవర్గం ఇండియా కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి శనివారం పుత్తూరులో ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ ప్రత్యేక హోదా 10 ఏళ్ళు గ్యారంటీ, రైతు రుణమాఫీ (2 లక్షలు), ఇంటిలోని మహిళకు నెలకు రూ.8333ల చొప్పున సంవత్సరానికి లక్ష (మహాలక్ష్మీ పథకం) కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు కనీస వేతనం రూ.400లు, వద్ధులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పింఛన్ లాంటి పథకాలను ప్రజాసంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ 9 హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ బాబు, నాయకులు నటరాజ మొదలియార్, ఢిల్లీ, నాగేశ్వరరావు, చిరంజీవి రెడ్డి, రత్నం, కుమార్, రజనీ దేశప్ప పాల్గొన్నారు.

కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపిస్తాం

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జగపతి

చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపుతామని ఇండియా కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి ముట్టుకూరు జగపతి అన్నారు. శనివారం స్థానిక పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పూతలపట్టు అభ్యర్థి సునీల్ కుమార్ ఎంఎస్ బాబు పై విమర్శలు చేయడం తగదన్నారు. ఎమ్మెస్ బాబు పూతలపట్టు నియోజకవర్గం లో ఐదేళ్లపాటు ప్రజల సమస్యలు పరిష్కరించారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తమకు ప్రజల నుండి మంచి మద్దతు లభిస్తోందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దళితుల రక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాణి యాదవ్, విక్టోరియా పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం

డాక్టర్ రాజేష్ నాయుడు

శ్రీకాళహస్తి: కాంగ్రెస్ పార్టీతోనే దేశం, రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇండియా ఫోరమ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజేష్ నాయుడు మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశం అధోగతి పాలైందన్నారు. బిజెపి విధానాలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతున్నా ప్రశ్నించలేని పరిస్థితిలో అధికార పార్టీ వైసీపీతోపాటు ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేనలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలన్నా, పోలవరం, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్, మన్నవరం, దుగ్గరాజపట్టణం సాధించుకోవాలన్నా అది కాంగ్రెస్ కే సాధ్యమని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తిలో గత పాలకులు దాచుకుని, దోచుకున్నారే తప్పా, అభివృద్ధి చేయలేదన్నారు. తనకు ఓ సారి అవకాశం కల్పిస్తే మార్పు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. మే 13వ తేదీన నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

చిత్తూరు డెస్క్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పాపానాయుడు పేటలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రాజేష్ నాయుడు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది కార్యకర్తలు ర్యాలీగా ఆయనకు స్వాగతం పలికారు. సిపిఎం నాయకులు కరిముల్లా, రంగయ్య, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడివేలు, రావనన్ తదితరులు పాల్గొన్నారు.

రోజులేంటి తమ్ముడు ఇలా మారాయి...

ప్రజాశక్తి- డక్కిలి: తమ్ముడూ.. ఈ ఊర్లో మనకు మంచి పట్టున్నట్టుంది.. ఓటడిగిన ప్రతి వాళ్లు ఓటు మనకే అన్న అంటూ భరోసా ఇస్తున్నారు.. మన పార్టీ గెలుపు ఖాయంగా కనిపిస్తుంది.. అంటూ ఓ ఊరిలో ప్రచారం ముగిస్తూ ఊరు దాటిన తర్వాత ఓ పార్టీ నాయకుడు తన అనచరుడితో అన్నాడు. ఏమోనన్న.. నాకైతే వీళ్ళ (ఓటర్ల) లోగుట్టు అర్థం కావట్లేదు. ఇప్పుడు మనకే ఓటేస్తామని మాటిచ్చిన వాల్లంతా.. నిన్ననే ఎదుటి పార్టోల్లకు మాటిచ్చారని విన్న. మీరు ప్రచారంలో ఉండగా నేను పక్కనే ఉన్న కొందరు యువకులు మాట్లాడుతుంటే ఆలకించా... ప్స్.. ఏం జేస్త మన్నా.. లోకం ఎట్లా మారిపోయిందో చూడు అంటూ తమ నాయకుడికి గుండె నిబ్బరాన్ని పెంచాడు. నిజం చెప్పావు తమ్ముడూ... అప్పటి ఎలచ్చన్ల లెక్క ఇప్పటి ఓటర్లు లేరు. శానా మార్పులొచ్చినయ్.. లీడర్ల మాటలిని వాళ్లు కూడా మాయమాటలు చెప్పడం నేర్చుకున్నారు. ఏం జరుగుతదో సూద్దాం అంటూ కారెక్కి పక్క ఊర్లో ప్రచారానికి బయలుదేరారు.

ఆదరించండి ..అండగా ఉంటా..

టిడిపి అభ్యర్థి మురళీమోహన్

ప్రజాశక్తి- పూతలపట్టు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆదరిస్తే అండగా ఉంటానని పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ ప్రజలను కోరారు. శనివారం పూతలపట్టు మండలపరిధిలోని మద్దిలయ్యగారిపల్లె, రామాపురం, బైటపల్లె, కమ్మపల్లె, రామిరెడ్డిపల్లె, తిమ్మిరెడ్డిపల్లె, ఆకనంబట్టు, వేపనపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తెలుగుదేశం పార్టీ 6 గ్యారంటీ పథకాల మ్యానీఫెస్టోను వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటువేసి పూతలపట్టులో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఓటరులను అభ్యర్థిస్తూ కరపత్రాలను పంచారు. దళితవాడలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుందని, సంక్షేమనే పునాదులపై నిలబడిన పార్టీ టిడిపి అనేది గుర్తుచేశారు. సంక్షేమాన్ని దళితులకు వైసీపి పార్టీ దూరం చేసిందన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్క దళితుడి జీవితాల్లో మార్పు తీసుకొస్తానని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, మోహన్, ఇంద్రసేన నాయుడు, కార్తీకేయ చౌదరి, రెడ్డప్ప నాయుడు పాల్గొన్నారు.

తాగుడు తగ్గిందోచ్..

- మద్యం అమ్మకాలపై ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు
- పరిమితి దాటితే దుకాణం బంద్
- గ్రామాల్లో తగ్గుతున్న బెల్ట్ షాపులు
- ఎన్నికల తర్వాత కూడా ఇలాగే ఉండాలంటున్న జనం

ప్రజాశక్తి- డక్కిలి : ఓటర్లకు మద్యం పంపిణీ చేసి ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉండటంతో వీటి అమ్మకాలపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. క్షేత్రస్థాయిలో నిఘా పెట్టింది. గత ఏడాది ఏప్రిల్ నెలలో ఏ దుకాణంలో ఎంత అమ్మకాలు జరిగాయో అంతే జరపాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆ మేరకు పరిమితి దాటితే దుకాణాలు మూసివేయిస్తున్నారు. దీంతో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహణ దారులకు మద్యం అంతంత మాత్రంగానే దొరుకుతుంది. ఫలితంగా పల్లెల్లో మందు బాబుల జోరు తగ్గి, ప్రశాంత వాతావరణం ఏర్పడింది. ఈపరిణామాలపై ఓ గ్రామంలో రమణమ్మ, సుబ్బమ్మ అనే ఇద్దరు మహిళలు ఇలా సంభాషించుకున్నారు.

రమణమ్మ: ఏం సుబ్బక్కా.. బాగున్నవా..?

సుబ్బమ్మ : ఆ.. ఇప్పుడు ప్రశాంతంగా ఉంటున్నా..

రమణమ్మ : ఎందుకు..? ఇన్ని రోజుల ప్రశాంతత లేదా ఏంది?

సుబ్బమ్మ: మా ఆయన కూలికెళ్లి, రోజూ సాయంత్రం తప్పతాగచ్చి, రోజు గొడవ పడేవాడు. ఈ ఎన్నికల పూణ్యమాని మన ఊర్లో మందు దొరకటం లేదంట. డక్కిలి మందు షాపులో తెచ్చి మన ఊర్లో అమ్మేవాళ్లకే అక్కడే మందు బాటిల్ బాటిల్లు ఇవ్వడం లేదంట. మొన్నటి నుంచి ఊర్లో మందు దొరకపోవడంతో మా ఆయన తాగుడు తగ్గించాడు. ఇంట్లో గొడవలు తక్కువయ్యాయి.

రమణమ్మ: అవును.. మా అమ్మగారి ఊరు వెంకటగిరిలో కూడా తొందరగా మందు దుకాణం మూసేస్తున్నారు... ఎందుకో అనుకున్న...

సుబ్బమ్మ: ఇది ఎన్నికల సమయం. ఇప్పుడు పాలనంతా ఎన్నికల సంఘమోళ్ళ చేతిలో ఉండి, ఏ నాయకులు చెప్పినవి ఇనరట..గా ... ఎన్నికల సంఘం అధికారులు చెప్పడంతో ఎస్ఈబి సార్లు మందు దుకాణాలను చెకింగ్ చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒకరికే ఎక్కువ బ్రాందీ సీసాలు అమ్మినందుకు మోపురు రోడ్డు బ్రాంది షాప్‌లో పనిచేసే ముగ్గురిపై కేసులు కూడా పెట్టారంట.

రమణమ్మ: ఎప్పుడు ఇట్లాగే ఉంటే బాగుండు.

సుబ్బమ్మ: ఎప్పుడు ఇలాగే ఉంటే ప్రభుత్వాలకి డబ్బులేలా వస్తాయి.. అధికారులకు మామూళ్లు ఎవరిస్తారు? కొత్త ప్రభుత్వం వచ్చాక మళ్లీ అన్నీ మామూలే.

రమణమ్మ: అయితే ఎప్పటికి ఎన్నికల సంఘమే పాలిస్తే బాగుండు. ఇప్పుడే మంచిగా ఉంది.

సుబ్బమ్మ: అది ఎట్టా కుదురుతుంది... మనది ప్రజాస్వామ్య దేశం. మన పాలకులను మనమే ఎన్నుకోవాలె.

రమణమ్మ: మరి కొత్తగా వచ్చే పాలకులు ఇలాగే చెయ్యొచ్చు కదా.

సుబ్బమ్మ: అది జరిగే పని కాదులే రమణక్క.. అలాంటి పాలకులు రావాలని కోరుకుందాం.. అలాంటి ఆశయాలు ఉండే నాయకులు వస్తే వారికే ఓట్లు వేసి గెలిపిద్దాం... ఇంట్లో పనులు ఉండాయి వెళ్లి వస్తానక్కా...

అభివృద్ధి చేసి చూపిస్తా..

చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో తాను ప్రజాసేవ చేయడానికి వచ్చానని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. నన్ను నన్నుగానే చూడాలని, ఇతరులతో పోల్చవద్దంటూలి విజ్ఞప్తి చేశారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. తాను రాజకీయాలకు కొత్త అయినప్పటికీ.., రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలంటే అత్యంత గౌరవమన్నారు. దేశానికి

సేవలందించిన అనుభవం తన సొంతమన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివద్ధే తన తన అజెండా అని, చిత్తూరు పార్లమెంటు పరిధిలో తాను ఎన్నో సమస్యలు గుర్తించానని, తాను గెలిచిన వెంటనే వాటికి పరిష్కార మార్గాన్ని చూపుతానని అన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటుపై ప్రత్యేక దష్టి సారించి, నిరుద్యోగ యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడతాని తెలిపారు. పారిశ్రామిక వేత్తలు కావాలనుకునే వారికి అన్నిరకాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సాగు, తాగు నీరు సమస్యకు చక్కటి పరిష్కార మార్గాన్ని చూపి అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. అలాగే చేనేతలకు బాసటగా నిలుస్తానని అన్నారు. అన్ని రంగాలలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సంక్షేమం, అభివద్ధే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. తనను గెలిపిస్తే విద్యా, వైద్య రంగాలతో పాటు చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. తాను గెలిచిన వెంటనే తన ఆఫీసులో హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు నిత్యం సేవలందిస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివద్ధి, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే కూటమిని ఆదరించాలని, తనను గెలిపించాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు అభ్యర్థించారు.

ఎన్నికల ప్రచారాలు

ఎన్నికల ప్రచారంలో కృపాలక్ష్మి

కార్వేటినగరం: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్కరవానిపల్లి పంచాయతీలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ గుణవతితో కలసి కపాలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు: ఎంపిపి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కించపరిచి వారి మనోభావాలు దెబ్బ తీసిన కూటమి పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారంతా తగిన గుణపాం చెబుతారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. దాసరినత్తంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మితో కలసి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ చంద్రబాబుకు ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం గిట్టదని, ఎప్పుడు పెత్తందార్లతో కలసి అణగారిని వర్గాలను అణచిఌ వేయాలనే ఆలోచన ఉన్న చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో ఆఖరి ఎన్నికలని, టీడీపీని భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కపాలక్ష్మిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టాభిరెడ్డి గజమాలతో సన్మానించారు.

గంగాధర నెల్లూరు: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృపాలక్ష్మి, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి రెడ్డప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి అన్నారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు.

అభివృద్ధి పాలనను ఆదరించండి: కామిరెడ్డి

పెళ్ళకూరు: మండలంలోని రోసనూరు రాజుపాలెం, మోదుగుల పాలెం, బంగారం పేట, మోదుగుల పాలెం, చావాలి, జోలపాటూరు, చిల్లకూరులో శాసనసభ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య సీనియర్ నాయకులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. సంజీవయ్య మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో ఉన్న గ్రామాలకు సరైన తాగునీటి సౌకర్యం కూడా లేదని అలాంటిది తాగునీటితో పాటు వ్యవసాయ భూములకు సాగునీటి సౌకర్యం కల్పించి వేల ఎకరాలు పంట పండించుటకు తాము నీటీ వసతి కల్పించామని గుర్తు చేశారు. విద్య, వైద్య రంగాలతో పాటు సంక్షేమానికి అభివద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని, అలాంటి సంక్షేమం కొనసాగాలంటే ప్రజల అభివద్ధి చెందాలంటే మరల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. మోహన్, అమర్నాథ్ రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, వేణు యాదవ్, కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీపీ శేఖర్ రెడ్డి, లింగమ నాయుడు పాల్గొన్నారు.

శెట్టిపల్లి భూసమస్యకు పరిష్కారం చూపుతాం: ఆరణి శ్రీనివాసులు

తిరుపతి (మంగళం): శెట్టిపల్లి భూ సమస్యకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగిన పరిష్కారం చూపుతామని కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. శనివారం శెట్టిపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ రామకష్ణ, మాజీ ఎంపీటీసీ బాల మురళీకష్ణ ఆధ్వర్యంలో శెట్టిపల్లి గ్రామంలోని 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఆరణి శ్రీనివాసులు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేసి కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. శెట్టిపల్లి భూసమస్యపై పవన్ కళ్యాణ్ దష్టి సారించినప్పటికీ అధికార వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'కోనేటి' ప్రచారం

బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్రంలో ప్రజారంజక పాలన రావాలంటే ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమని సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం మండల పరిధిలోని కాటూరు, పార్లపల్లి, పచ్చలమ్మకాలనీ, బుచ్చినాయుడు కండ్రిగ, గాజుల పేల్లూరు, నేర్పాకోట గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో విధ్వంసకర పాలన కొనసాగిందని, ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని అన్నారు. సంక్షేమ పథకాల అమలు కూడా అప్పులతోనే నడవాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత తరుణంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. మాజీ గ్రంథాలయ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పీటిసి సునీత, సుధాకర్ నాయుడు, మధు నాయుడు, వెంకటాచలం, శశికుమార్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం రవాణా చేస్తే చర్యలు

సెబ్ అడిషనల్ ఎఎస్పి రాజేందర్

మాట్లాడుతున్న సెబ్ అడిషనల్ ఎఎస్పి రాజేందర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రానున్న ఎన్నికల్లో ఎక్కడా అక్రమ మద్యం రవాణా జరగకుండా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఎఎస్పి రాజేందర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆది శంకరా ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు, స్పెషల్ ఎంబర్స్‌మెంట్ బ్యూరో, మెరైన్ పోలీసు సిబ్బందితో తిరుపతి జిల్లా సెబ్ అడిషనల్ ఎఎస్పి రాజేందర్ శనివారం సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎక్కడా అక్రమ మద్యం రవాణా జరగకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడైనా అక్రమ మద్యం రవాణా అవుతున్నా సమాచారం తెలిస్తే ప్రజలు అధికారులకు తెలపాలని సూచించారు. పోలీసు సెబ్ , మెరైన్ సిబ్బంది సమిష్టిగా ప్లాన్ అఫ్ యాక్షన్ రూపొందించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

నేచురల్స్ గూడూరు షోరూం ప్రారంభం

షోరూంను ప్రారంభిస్తున్న సినీ హీరోయిన్ పూర్ణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ఆర్‌టిసి డిపో సమీపంలో పిఎస్సార్ కాంప్లెక్స్‌లో నేచురల్స్ గూడూరు షోరూంను ఏర్పాటు చేశారు. నేచురల్స్ గూడూరు షోరూంను సినీ హీరోయిన్ పూర్ణ, స్వచ్ఛాంధ్ర సంస్థ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి హాజరైన సినీ హీరోయిన్ పూర్ణ, స్వచ్ఛాంధ్ర ఛైర్‌పర్సన్ దేవసేనమ్మ, వైసిపి నేత పొనకా శివకుమార్ రెడ్డికి నిర్వాహకులు పూల బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. నేచురల్స్‌లో ఏర్పాటు చేసిన గదులు, పరికరాలను వారు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ.. గూడూరులో నేచురల్‌ను ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంకా ఐదు బ్రాంచిలు ఏర్పాటు చేయాలని, తన లక్కీ నెంబరు ఐదు అని తెలిపారు. ఐదవ బ్రాంచి ప్రారంభోత్సవానికి కూడా ఆహ్వానించాలంటూ నవ్వుతూ మాట్లాడారు. దేవసేనమ్మ మాట్లాడుతూ..చాలా సంతోషంగా ఉందన్నారు. చక్కటి సర్వీస్ అందిస్తారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ధరలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీ మోహన్ రాజు, నిర్వాహకులు సతీష్, సుస్మిత, నాయకులు సురేష్ రెడ్డి, కోదండ రామయ్య పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ద్రోహి..

మాల మహానాడు అధ్యక్షులు వెంకట్రావు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎస్‌సి, ఎస్‌టి ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా దారి మళ్లించిందని మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ధ్వజమెత్తారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకంగా ఎలాంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఎస్సీ ఎస్టీలను చంపి డోర్ డెలివరీ చేసిన నాయకులకు మాలలు ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. జిల్లాలో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు మాల మహాసభ పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు మునస్వామి పాల్గొన్నారు.

బోయ కొండ మాజీ ఛైర్మన్ ప్రచారం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బోయకొండ మాజీ ఛైర్మన్ ఎస్.కె. వెంకటరమణరెడ్డి వారి అనుచరులు జల్లి మనోహర్ చిత్తూరు జిల్లా టిఎస్ ఎస్ అధ్యక్షులు. టిడిపి మాజీ ఎంపీపీ డాక్టర్ కృష్ణవేణి జై కుమార్ మాజీ జెడ్పిటిసి రాధా కిషోర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం శెట్టి ఆధ్వర్యంలో మండలంలోని కమ్మనపల్లి పంచాయతీలో ఇంటింటికి టిడిపి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. బోయకొండ మాజీ ఛైర్మన్ ఎస్ కె. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చలపతి, ఎం కొత్తూర్ మాజీ సర్పంచ్. కృష్ణమూర్తి టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కలపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న టిడిపి మాజీ ఎంపీపీ శ్రీనివాసులు రెడ్డి వైసిపిలో చేరారు. డిసిసి బ్యాంక్ ఛైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలమనేరులో ఏలి ప్యాడ్ వద్ద మాజీ ఎంపీపి శ్రీనివాసులు రెడ్డికి వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పెద్దిరెడ్డి గెలుపు కోసం వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల పురవీధులలో వైసిపి నాయకులు , కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిధున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. నవరత్నాలు ద్వారా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని మళ్లీ జగనన్నను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను చేపట్టి ప్రజలకు మేలు చేసే అవకాశం ఉందని ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వసంతమ్మ, చక్రపాణి, గుదిటి హరి నాథ్, శ్రీనివాసులు, గోపి, హరీష్ పాల్గొన్నారు.

'దళితభేరి'తో దద్దరిల్లిన కాణిపాకం

ప్రజాశక్తి -ఐరాల: దళిత కుటుంబాలపై కపట ప్రేమ నటిస్తూ ఐదేళ్ల కాలంలో దళిత కుటుంబాలను వైసిపి ప్రభుత్వం దగా చేసిందని పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ వైసీపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం కాణిపాకం క్రాస్ వద్ద సిడిఎం కళ్యాణ మండపంలో జరిగిన దళిత భేరికి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పూతలపట్టు టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ దళితభేరికి పూతలపట్టు నియోజకవర్గం నుండి వేలాది మంది దళితులు హాజరయ్యారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **K. MURALI MOHAN KALIKIRI, Son of ANNAIAH K KALIKIRI, D.No. 2-62 , Godugu Chintha Village, Venuthana Palle Post, Puthalapattu Mandal, Chittoor District, Pin 517112.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU (SC)**

I, **K. MURALI MOHAN KALIKIRI** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	I Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.140 of 2023 Dated: 27.07.2023 of Yadamari Police Station (Accused No.2) C.C.No.1581/2023	S.S.to Accused	Section 341 R/W 34 IPC
2.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.118 of 2023 Dated: 06.08.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C. No.1652/2023	S.S.to Accused	Section 188, 341 R/W 34 IPC
3.	PRL Junior Civil Judge Cum Judicial Magistrate of I Class Chittoor.	F.I.R. No.198 of 2023 Dated: 31.08.2023 of Bangarupalyam Up-grade Police Station (Accused No.1) C.C. No.1941/2023	S.S.to Accused	Section 143, 341, 186, 505 (1) B, 506 R/W 149 IPC
4.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.151 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1853/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA
5.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.152 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1855/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
6.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.153 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1858/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA

విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు తొలగింపు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: మండలంలోని అనుపల్లిలో ఆర్అండ్‌బి రోడ్డు పక్కన విద్యుత్ తీగలపై చెట్ల కొమ్ములు విరిగిపడ్డాయని, విద్యుత్ అధికారులు ఆ విషయం పట్టించు కోలేదని ప్రజాశక్తిలో 'విద్యుత్ తీగలపై చెట్ల కొమ్ములు' అనే శీర్షికన వార్త ప్రచురిత మైంది. వార్తకు చంద్రగిరి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. విద్యుత్ తీగలపై పట్ట చెట్ల కొమ్మలను నరికి క్రేన్ సాయంతో విద్యుత్ తీగలపై నుండి తొలగించారు. దీంతో గ్రామస్తులు 'ప్రజాశక్తి'కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి: మేరిగ మురళీధర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరు మండల పరిధిలోని తిమ్మ సముద్రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ , స్థానిక నాయకులతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. వైసిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. మళ్లీ జగన్‌ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు మేడనూలు శ్రీనివాసులు రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి, జెడ్‌పిటిసి యామిని , మహేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

వైసిపిది విధ్వంస పాలన

- టీడీపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరిచంద్ర రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైసిపిది విధ్వంస పాలన అని టీడీపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరు హరి చంద్రరెడ్డి అన్నారు. గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో టిడిపి ఎన్నికల కార్యాలయాన్ని కనుమూరు హరిచంద్ర రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమి వైపు చూస్తున్నారని తెలిపారు. శుక్రవారం రాత్రి నెల్లూరులో నిర్వహించిన చంద్రబాబునాయుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ల ఎన్నికల ప్రచారం విజయవంతమైందన్నారు. గ్రూడూరు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశిం సునీల్ కుమార్ విజయానికి, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వరప్రసాద రావు గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్ , బాలకృష్ణ నాయుడు, శ్రీధర్, చెంచురామయ్య, రహీం, రవీందర్ రెడ్డి , రమేష్, సందీప్ దయాకర్ పాల్గొన్నారు.

కార్డియాలజిస్ట్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రామచంద్రాపురం మండలంలోని మిట్ట వేపకుప్పం గ్రామానికి చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని)ని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. టిడిపి విధివిధానాలు, సిద్ధాంతాలు అన్ని వర్గాల వారిని ఆకర్షిస్తున్నాయి. కూటమి మేనిఫెస్టో మరింతగా ప్రజల ఉత్సాహాన్ని నింపుతోందని పులివర్తి నాని సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎలాంటి స్వార్థం, స్వలాభం లేకుండా అహర్నిశలు పార్టీ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్న పులివర్తి నానిని గెలిపిస్తామని డాక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వేప కుప్పం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఆరి లీలా మోహన్ నాయుడు, జె బాలచంద్రారెడ్డి, టి చిరంజీవి రెడ్డి, ఎదల చిట్టి బాబు రెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కార్డియాలజిస్ట్ డాక్టర్ జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని శ్రీ బాలాజీ రజక సహకార సేవా సంఘం ప్రసిడెంట్ శీను, సెక్రటరీ మనోహర్, మురళి, కుమార్, ముని, రామయ్య, సునీల్, రూపేష్, సుబ్రహ్మణ్యం, కేశవులు, మోహన్, ఆనందయ్య, పుణ్యవతి, సుకన్య, అమ్ములు, భారతి, రోజా, సునంద, రవి, బాలకృష్ణ, గీత, లతా, జ్యోతి, ఓబులమ్మ, షమిని, రంజిని, విజయ, తులసి టిడిపిలో చేరారు. పులివర్తి నాని వారిని సాదరంగా ఆహ్వానించి టిడిపి కండువాలు కప్పారు.

గణేష్ యాదవ్ యువసేన టిడిపిలో చేరిక

గంగవరం: పలమనేరు టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో గణేష్ యాదవ్ యువసేన నాయకులు శనివారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకుడు అనిల్ రాయల్, మురళి వెంకటేష్ అలియా స్ దాము, అశోక్, రమేష్, యుగేంద్ర, హరికృష్ణ, లోకేష్, ముని, వెంకటరెడ్డి, మంజునాథ్ గౌడు, జ్ఞానేంద్ర, శివా, దినేష్, భార్గవ్, అభి పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: వైసిపికి భారీ ఎదరుదెబ్బ తగిలింది. స్థానిక పెద్దకాపు వీధికి చెందిన దొడ్డారెడ్డి కుటుంబ సభ్యులు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి నేతృత్వంలో దొడ్డారెడ్డి ప్రకాష్ రెడ్డి, జికె రమణ, జికె సుధ, మునిరత్నం, రమణారెడ్డి, ప్రసాద్, బి గణేష్, తాతయ్య, పెరుమాల్, జయరాం, శరహరి, హరి, ప్రసన్న, మణితో పాటు వంద మంది టిడిపిలో చేరారు. వీరికి తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షులు నరసింహ యాదవ్ పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. టిడిపిలో దొడ్డారెడ్డికి సముచిత స్థానం ఇస్తామని ఆయన తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి: థామస్

ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి ప్రభుత్వంతోనే ఆంధ్ర అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరుడు నిధి, థామస్ కుమారుడు రాహుల్ అన్నారు . గంగాధరనెల్లూరు మండలం కోటగారం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో నేతలతో కలిసి నిధి, రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయి నాలోని, టిడిపి, ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులు థామస్, దగ్గుమళ్ళ ప్రసాదరావులను గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, కోదండ రెడ్డి, ఆంజనేయులు శెట్టి, తో పాటు బిజెపి, జనసేన నేతలు సురేష్ రెడ్డి , మణి వర్మ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో బీసీ సంక్షేమ ముఖ్య కార్యదర్శి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి అనంతరాము కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

టిఎన్‌టియుసిలో ఆటో కార్మికుల చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఆటో యూనియన్ కార్మికులు టిఎన్‌టియుసి యూనియన్‌లో చేరారు. పుత్తూరు టిడిపి కార్యాలయంలో నగిరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ చేతుల మీదుగా వారికి టిడిపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికుల సంక్షేమ పథకాలు అమలుకు కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు, పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ఎగ్ రమేష్, పాల్గొన్నారు.

గాలి భాను ప్రకాష్ ను గెలిపించుకుందాం

-డీసీసీబీ మాజీ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ను గెలిపించుకుని వడమాలపేటను అభివృద్ధి చేసుకుందామని చిత్తూరు జిల్లా డీసీసీబీ మాజీ ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్ రెడ్డి కోరారు. శనివారం బాలినాయుడు కండ్రిగ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో గాలి భాను ప్రకాష్‌తో వారు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం: యాతాటి రమేష్ బాబు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: 'తనకు అధికారం ఇస్తే కెవిబి పురం మండలాన్ని అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు హామీ ఇచ్చారు. కెవిబిపురం మండలంలో పార్టీ కార్యాలయాన్ని ఆవిష్కరించినట్లు మురగయ్య, మునస్వామి యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ చిన్న తరం నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని పేదల కష్టం రైతులు కష్టం తెలిసిన వ్యక్తి డాక్టర్ యాతాటి రమేష్ బాబు అన్నారు. ఆయనకి ఒక అవకాశం ఇస్తే సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. ప్రతి పంచాయతీలోనూ సిసి రోడ్లు, మురుగుదొడ్లు, తాగునీటి సమస్య, బస్ షెల్టర్ లేని చోట బస్ షెల్టర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

7.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.154 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1856/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA
8.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.155 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1699/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
9.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.157 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1857/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
10.	II Addl.Judicial Magistrate of I Class, Chittoor	F.I.R. No.131 of 2023 Dated: 11.09.2023 of Thavanam palli Police Station (Aacused No.12) P.R.C.No.05/2024	S.S.to Accused	Section 304 II IPC
11.	Not Applicable	F.I.R. NO.150 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station	-	Section 151 Cr.P.C

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- K. MURALI MOHAN KALIKIRI
173 - PUTHALAPATTU (SC) Constituency

నయవంచన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన నయవంచన పుస్తకాన్ని ప్రముఖ సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ శనివారం ఆవిష్కరించారు. స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. రెగ్యులర్ ఉద్యోగాలు కనుమరుగయ్యాయని, అన్ని సంస్థల్లో వ్యవస్థల్లో దినసరి కూలీలు పెరుగుతున్నారని తెలిపారు. ఆఖరికి విశ్వవిద్యాల్లో సైతం దినసరి కూలీలుగా అధ్యాపకులు పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇది చాలదన్నట్లు ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాన్ని ముందుకు తెస్తుందని, కులాలు మతాలు ప్రాంతాలు వారిగా విడగొడుతూ పాలన చేయడం దుర్మార్గమైనదని అన్నారు. ఇది భారతీయ భిన్నత్వానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు జీతకాలు కాదు కానీ ఐదు సంవత్సరాల పదవి కాలంలో లక్షలు జీతాలు తీసుకుంటూ, డిఎడిఎలు ఇతరత్రా పేర్లతో ప్రత్యేక నిధులు వినియోగించుకుంటూ చివరికి పదవి తర్వాత కూడా బతికినంత కాలం లక్షలాది రూపాయలు పెన్షన్లు తీసుకుంటున్నారని అన్నారు. కానీ దినసరి కూలీగా పని చేసే వాళ్లకి కనీస వేతనాలు కూడా లేవని వాపోయారు. ఈ నయవంచన పుస్తకం ద్వారా దేశంలో మోడీ వ్యవహరిస్తున్న తీరును వివరించారని దీనిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ న్యాయవాది చల్లా వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశ హిందూదేశం ఇందులో హిందువుల ఉండాలని బిజెపి వ్యవహరించడం శోచనీయమన్నారు. భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న ఎలాంటి వారికి దేశాన్ని పాలించే అర్హత లేదని విమర్శించారు. వేమన విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు నడ్డి నారాయణ మాట్లాడుతూ నయవంచన పుస్తకం ప్రస్తుత దుర్మార్గ పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి పాలనపై అవగాహన కలిగి, దేశాన్ని మంచివైపు నడిపించేందుకు ప్రతిఒక్కరు కషి చేద్దామని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కలం కత్తి కంటే గొప్పది అన్నారు. కలం ద్వారా వచ్చే ఇలాంటి పుస్తకాలు సమాజాన్ని చైతన్యం చేసి, ఉద్యమాల వైపు నడిపి, సమసమాజ నిర్మాణానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు రఫీ, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, మునిరాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కర్రసాము శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: వేమన విజ్ఞాన కేంద్రం లిటిల్ ఏంజెల్స్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నేటి నుంచి నెలరోజుల పాటు కర్రసాము ఉచిత శిక్షణను ప్రారంభించినట్లు వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తెలిపారు. శనివారం యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అతి ప్రాచీనకళలో కర్రసాము ఒకటి. ఇది స్వీయ రక్షణతో పాటు, శరీరానికి మంచి వ్యాయామం, దేహదారుఢ్యాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని కలగచేస్తుందన్నారు. కర్రసాము మాస్టారు మునిరాజు మాట్లాడుతూ మహిళలపై అనేక దాడులు జరుగుతున్న నేటి పరిస్థితుల్లో ప్రత్యేకించి ఈశిక్షణ చాలా అవసరమన్నారు. యువతీ, యువకుల కొరకు వేమన విజ్ఞానకేంద్రం ఈ ఉచిత కర్రసాము శిక్షణ ప్రారంభించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు నెల్లూరు మునిలక్ష్మీ, పద్మజ, నడ్డి నారాయణ, గురునాథం, రఫీ, జ్ఞాన ప్రసూన, మోహన్ నాయుడు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయండి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఓటు కలిగి పోలింగ్ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు (ఆదివారం) పోస్టల్ బ్యాలెట్ వినియోగించునేందుకు పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లు శనివారం చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్, ఏఆర్‌ఓ డాక్టర్ జె.అరుణ డిఎస్‌పి రాజగోపాల్ రెడ్డిలతో కలసి ఏఆర్‌ఓ శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మితో కలసి ఆర్‌ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పిఒలు, ఎపిఒలు, మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఓటింగ్‌లో పాల్గొనే ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత ఏఆర్వోలను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు, అపాయింట్మెంట్ ఆర్డర్ కాపిని వెంట తీసుకొని రావాలని, వారు మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు.

ఉచితంగా ఉర్దూ బోధన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అంజుమాన్ తరక్కి ఆధ్వర్యంలో ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఉచిత ఉర్దూ బోధన నిర్వహించినట్లు ఆ సంస్థ కార్యదర్శి అంజాన్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణమైన విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సుల్లో ఉర్దూ భాషను ఎంచుకుంటే వారికి ఉర్దూ భాష ఉచిత బోధన అందిస్తామన్నారు. స్థానిక ఎటిఎంఎస్ కళాశాలలో ఉచిత బోధన ఉంటుందని, ఆసక్తి గలవారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- రామచంద్రాపురం: గత సార్వత్రిక ఎన్నికలు 2019లో రీ పోల్ జరిగిన చంద్రగిరి నియోజకవర్గపరిధిలోని రామచంద్రాపురం, పాకాల మండలాల్లో పలు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తనిఖీ చేసి రీపోల్‌కు కారణాలు తెలుసుకున్నారు. ఈ దఫా సార్వత్రిక ఎన్నికలు 2024లో ఎట్టి పరిస్థితుల్లో రీ పోల్, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల నిర్వహణకు ఆర్‌ఓ, ఎఆర్‌ఓలు, సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులు అన్ని రకాలచర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో విఘాతం కలిగించే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం మండలం, పాకాల మండలంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో రీపోల్ జరిగిన పలు పోలింగ్ కేంద్రాలను వెంకట్రామపురం, కమ్మపల్లి, కొత్తకండ్రిగ, పాకాల మండలం పులివర్తివారిపల్లి గ్రామాల్లో కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా, నిష్పక్షికంగా ఎన్నికలు జరిగేలా ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటుతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా రీ పోల్ కు తావు లేకుండా కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీస్ బలగాలు, మైక్రో అబ్జర్వర్ ఏర్పాటు, వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లతో, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎఆర్‌ఓలు, సెక్టోరల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై, ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ర్యాంపు, తాగునీరు, మరుగుదొడ్లు, షేడ్, లైటింగ్ ఏర్పాటు పక్కాగా ఉండాలని ఆదేశించారు. బిఎల్‌ఓలు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు తమ పరిధిలోని సంబంధిత ఓటర్లకు అందేలా చూడాలని, తద్వారా పారదర్శకమైన ఎఎస్‌డి (ఆబ్సెంటీ, షిఫ్టెడ్, డెడ్) లిస్ట్ తయారవుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్దార్ ఉషారాణి, వాణిశ్రీ సెక్టోరల్ అధికారులు, కష్ణమ్మ, ప్రసాద్, సతీష్, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రవీణ్ కుమార్

పొరపాట్లుకు తావులేకుండా ఎన్నికలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 13న పోలింగ్ రోజు ఎలాంటి చిన్న పొరపాటుకు తావులేకుండా ఎన్నికల విజయవంతంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఒలు, ఏపిఒలు,సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు ఈనెల 13 పోలింగ్ రోజున నిర్వహించే విధులకు సంబంధించి నిర్వహించిన రెండోవ రోజు శిక్షణ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 న పోలింగ్ రోజు ఎలాంటి చిన్న పొరపాటుకు తావులేకుండా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించి మంచిపేరు తీసుకురావాలని పిఒ, ఎపిఒలకు సూచించారు. ఎన్నికల్లో ఎన్నిసార్లు విధులు నిర్వహించినా కొత్తగానే ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో పిఒలు ఏపీఓ పాత్ర చాలా కీలకమైందన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా వివిధ ఫార్మ్స్ ఫిల్ చేయడం, ఈవియంలకు సంబంధించి బియు, సియు, వివి ప్యాట్ల కనెక్షన్ ఇవ్వడంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకల్లా పిఒలు ఏపీఒలు, ఓపిఒలు సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు, పోలీసు, మైక్రో అబ్జర్వర్లు వీడియో గ్రాఫర్లు అందరు నియోజకవర్గ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో రిటర్నింగ్ అధికారి వద్ద హాజరు కావాలన్నారు. 13న ఉదయం 4 గంటలకల్లా రెడీగా ఉండి 5.30 గంటలకు పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ 50 ఓట్లు వేయించాలన్నారు. 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలన్నారు. ఏఆర్‌ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ టిడిపి మేనిఫెస్టో

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావుకు ఓటేసి గెలిపించాలని టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు మండలంలోని కటికపల్లి, డీకే మర్రిపల్లి, మంగుంట గ్రామ పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు.

5,6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు సంబంధించి రాజకీయపార్టీలు పోలింగ్ ఏజెంట్లు నియమించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎలక్షన్ విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల ఈనెల 5,6 తేదీలలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌ఓ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. 5,6 తేదీలలో స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 6 పోలింగ్ కేంద్రాలని ఏర్పాటు చేయడం జరిగిందని, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విడిలలో పాల్గొంటున్న పిఒలు, ఏపిఒలు, ఓపిఒలు, మైక్రో అబ్జర్వర్ వీడియో గ్రాఫర్లు పోలీసు, సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచారంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ప్రచారంలో పాల్గొనరాదని, అభ్యర్థులకు సంబంధించి ఖర్చులను మూడు రోజులకు ఒకసారి ఆడిట్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో ఏఆర్వోలు శ్రీనివాసరెడ్డి విజయలక్ష్మి సెక్టోరియల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు పాల్గొన్నారు.

6 లోపు ఓటరు స్లిప్పుల పంపిణీ: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటరు స్లిప్పుల పంపిణీని ఈనెల 6వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏడు నియోజకవర్గాల ఆర్‌ఓలతో ఈనెల 5,6వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్, 6,7 తేదీలలో హోం ఓటింగ్‌ను పగడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈనెల 5,6 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కునేందుకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉండి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఓటరు జాబితాతో ఆర్‌ఓలు ముందస్తుగా సరిచూసుకొని సిద్ధం చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి నిర్వహించే రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ క్యూలైన్లు, శాంతి భద్రతల నిర్వహణను పక్కా గా చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను తగు భద్రతతో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలన్నారు. ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ తేదీలలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న వారు వారి ఇండ్ల వద్దనే అందుబాటులో ఉండేలా తగు సూచనలు ఇవ్వాలన్నారు.